**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:232 | గురువారం మార్చి 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు.

గత పాలకలు తీరుతో ప్రాజెక్టులో జాప్యం
నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం
నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత

2లో..

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**ఉచిత బస్సు సౌకర్యంతో పెరిగిన గౌరవం**
**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



2లో..

రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కొత్తగా ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం.



## నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
## 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
## ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

## వైష్ణవి హత్య కేసులో రిమాండ్‌కు హరిబాబు



2లో..

## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

**ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు**
**కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది**
**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**




2లో..

## రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ
ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం
గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్



2లో..




# స్వామి వారి సన్నిధిలోనే భక్తి పేరుతో భారీ మోసం....

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి, టి రమేష్ మార్చి 18**

ఏలూరు జిల్లా.. ద్వారకాతిరుమలలో దేవుడి దర్శనానికే నకిలీ టికెట్లు సృష్టించి దందా నడిపిన షాకింగ్ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది!ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వెలుగులోకి వచ్చిన ఈ టికెట్ స్కామ్ రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది.

61 నకిలీ దర్శనం టికెట్లు బయటపడటంతో భక్తుల నమ్మకానికి భారీ దెబ్బ తగిలింది.

ఈ కేసులో పోలీసులు ఐపీసీ 409, 420, ఐపీసీ వంటి కీలక సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.

ఇప్పటికే ఒకరు అరెస్టయ్యారు... కానీ అసలు ట్విస్ట్ ఏంటంటే---

దేవస్థానం ఏఈఓ రమణరాజు కుమారుడు పరారీలో ఉండటం కేసును మరింత సంచలనంగా మార్చిందిద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నాయి.

ఈ స్కామ్‌ను బయటపెట్టిన సూపరింటెండెంట్ రామారావు పాత్ర ఇప్పుడు కీలకంగా మారింది. రూ.200 దర్శనం టికెట్ల కౌంటర్ కేంద్రంగా...నకిలీ టికెట్లు తయారీ...

స్కానర్లను కూడా మోసం చేసి లోపలికి భక్తులను పంపించడం...

ఇవి చూస్తుంటే ఇది చిన్న పని కాదు... పక్కా ప్లాన్‌తో నడిచిన నెట్‌వర్క్ అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి!

హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వినియోగం జరిగిందన్న సమాచారం ఈ కేసును మరింత డేంజరస్‌గా మారుస్తోంది.

మరింత హాట్ టాపిక్: హనుమంతుడి వద్ద రహస్య భేటీలు!

గ్రామంలో ఇప్పుడు మరో పెద్ద చర్చ---కొంతమంది ప్రభావశీలులు, అధికారులు కలిసి హనుమంతుడి వద్ద రహస్యంగా సమావేశాలు జరుపుతున్నారన్న వార్తలు!

ఇది కేసును కప్పిపుచ్చే ప్రయత్నమా?లేక అసలు నిందితులను రక్షించే కుట్రా?భక్తులు ఆగ్రహంతో మండిపడుతున్నారు:

"దేవుడి పేరుతో మోసం చేస్తే క్షమించం... దాన్ని కప్పిపుచ్చితే అసలు సహించం!"

4500 రూపాయల మిస్టరీ---కొత్త అనుమానాలు!

టికెట్ కౌంటర్ల వద్ద అదనంగా రూ.4500 నగదు బయటపడటం...

దానిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లే ప్రయత్నం...

అయితే "పేరు తెలియని వ్యక్తి ఇచ్చిన డబ్బు తీసుకోం" అంటూ పోలీసులు తిరస్కరించడం,ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలవుతోంది!ఆ డబ్బు ట్రంక్ బాక్స్‌లో ఉందని ఎవరికీ తెలియకుండా డైరెక్ట్‌గా వెళ్లి అదే చోటు నుంచి తీసి చూపించడం...ఇది సాధారణ విషయం కాదు!అతనికి ఆ డబ్బు గురించి ముందే ఎలా తెలుసు? లోపల సమాచారం ఇచ్చింది ఎవరు?

ఈ ప్రశ్నలు ఇప్పుడు దర్యాప్తులో కీలకంగా మారాయి.లోపలే లీకేజా? లేక పెద్ద గ్యాంగ్ పనిచేస్తుందా?గత రెండు మూడు రోజులుగా డ్యూటీలో ఉన్నవారికి కూడా కనిపించని డబ్బు... ఒకరికి మాత్రం స్పష్టంగా ఎలా తెలిసింది?

2లో..

## డ్వాక్రా గ్రూపులు మహిళలకు ఆదాయ వనరులు : ఐకెపి ఎపిఎం విజయ.



జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 18.

పినపాక మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం విజయ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, పొదుపు అలవాటు పెంచుకోవాలని కోరారు.సంఘాల బలోపేతం ద్వారా గ్రామాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలని, ప్రతి సభ్యురాలు చురుకుగా పాల్గొని సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో సంఘాల నిర్వహణ, రుణాల వినియోగం, తిరిగి చెల్లింపులపై అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు, సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వారి సన్నిధిలోనే భక్తి పేరుతో భారీ మోసం...

మొదటిపేజీ తరువాయి

ఇది లోపలి లింక్ ఉందన్న అనుమానాలను బలపరుస్తోంది!
ఇప్పటికే ఇద్దరు అరెస్టు...
ఇంకా ఇద్దరు అనుమానితులు...
మరింత మంది ప్రముఖులు కూడా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఒక్కరోజు స్కామ్ కాదు... చైన్ సిస్టమ్?ఈ నకిలీ టికెట్ల వ్యవహారం ఒక్కరోజులో జరిగిందా? లేక ఏళ్లుగా నడుస్తున్న చైన్ లింక్ వ్యవస్థా?ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి...
దేవస్థానం సిబ్బంది, సెక్యూరిటీ, అధికారులు---అందరి మొహాల్లో ఒకే ప్రశ్న "ఇంకా ఎవరు బయటపడతారు?" "ఈ కేసు చివరికి ఎక్కడ ఆగుతుంది?
ప్రస్తుతం అందరి చూపు ఒక్కటే---
పోలీసుల దర్యాప్తు అసలు మాస్టర్‌మైండ్‌ను బయటపెడుతుందా?
లేక ఈ సంచలన స్కామ్ కూడా చీకటిలోనే మాయం అవుతుందా?
ద్వారకాతిరుమలలో భక్తి పేరుతో జరిగిన ఈ మోసం...
ఇంకా ఎన్ని నిజాలను వెలికి తీస్తుందో చూడాలి
స్వామి వారి సన్నిధిలోనే స్కామ్...
భక్తి పేరుతో మోసం...
ఇది సాధారణ దందా కాదు... ఇది నమ్మకానికి నేరుగా కత్తి పెట్టిన ఘటన!
శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బయటపడిన నకిలీ టికెట్ల స్కామ్...
ఇప్పుడు ఒక్కో రోజు... ఒక్కో షాకింగ్ ట్విస్ట్‌తో ముందుకు సాగుతోంది!
ఒకరు అరెస్ట్...
మరో కీలక నిందితుడు పరార్...
ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది!
ఏఈఓ రమణరాజు ఎక్కడ..?
ఆయన కుమారుడు పరారీలో ఉన్నాడంటే... తండ్రి పాత్ర ఏమిటి..?
కొడుకు జాడలోనే తండ్రి కూడా కదులుతున్నాడా..? లేక ఇంకా ఏదైనా పెద్ద గేమ్ జరుగుతుందా..?
ప్రజల్లో ఇప్పుడు ఒక్కటే చర్చ!
"ఇది చిన్న స్కామ్ కాదు... లోపల పెద్ద సిస్టమ్ పని చేస్తోంది!"
ఇంకా పెద్ద అనుమానం...
పోలీసుల దర్యాప్తుకు నిజంగా సహకారం ఉందా..?
లేక అధికార బలం... డబ్బు బలం ఉపయోగించి కేసును మళ్లించే ప్రయత్నమా..?
నోటీసులు ఇస్తారా..?
అరెస్టులు చేస్తారా..?
లేక ఎవరినైనా కాపాడే ఆట మొదలైందా..?
4500 రూపాయల మిస్టరీ---మరింత డౌట్!
ఎవరికి తెలియని ట్రంక్ బాక్స్‌లో ఉన్న డబ్బు...
డైరెక్ట్‌గా వెళ్లి తీసి చూపించడం...
ఆ డబ్బు అక్కడ ఉందని ముందే ఎవరు చెప్పారు..?
లోపల లింక్ లేకుండా ఇది సాధ్యమేనా..?
ఇది యాదృచ్ఛికం కాదు...
ఇది ప్లాన్... ఇది సెటప్ అన్న అనుమానాలు బలపడుతున్నాయి!
?? చైన్ లింక్ గ్యాంగ్ ఉందా..?
ఒక్కరోజులో 61 నకిలీ టికెట్లు తయారవ్వవు!
ఇది నెలల పని... లేదా ఏళ్ల వ్యవస్థా..?
ఇంకా ఎన్ని మంది ఇందులో ఉన్నారు..? ఇంకా ఎన్ని పేర్లు బయటపడతాయి..?దేవస్థానం సిబ్బంది నుంచి అధికారులు వరకు...ప్రతి ఒక్కరి ముఖంలో టెన్షన్ స్పష్టంగా కనిపిస్తోంది!
హనుమంతుడి వద్ద రహస్య భేటీలు---ఏమిటీ అర్థం..?
ప్రభావశీలులు, అధికారులు రహస్యంగా సమావేశాలు...ఇది భక్తి చర్చలా..?లేక కేసు మేనేజ్‌మెంట్మీటింగా..నిందితులను కాపాడే ప్రయత్నమా..?లేక సాక్ష్యాలను మాయం చేసే ప్లానా..?దేవుడి పేరుతో మోసం చేసిన వాళ్లు తప్పించుకుంటారా..?
లేక చట్టం ముందే నిలబడి నిజం బయటపడుతుందా..?
ప్రస్తుతం అందరి చూపు ఒక్కటే పోలీసులుఅసలుమాస్టర్‌మైండ్‌ను బయటపెడతారా..? లేక ఈ స్కామ్ కూడా చీకటిలో కలిసిపోతుందా..?
"దేవుడి గుడిలో మోసం జరిగితే... అది కేవలం నేరం కాదు... అది నమ్మకాన్ని చంపినట్టే

పార్ట్ 3 జనసముద్రం న్యూస్ రేపటి తర్వాత భాగం

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

మొదటిపేజీ తరువాయి

తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

మొదటిపేజీ తరువాయి

పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును



సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాంతం మందికి పాస్‌లు అందజేసేలా పక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.

## వైష్ణవి హత్య కేసులో రిమాండ్‌కు హరిబాబు

మొదటిపేజీ తరువాయి

జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టించిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో తాజా పరిణామాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ అందరినీ అలరించిన ఓ యువతి, అదనపు కట్నం వేధింపులకు బలి కావడం అత్యంత విచారకరం. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు హరిబాబు, వైష్ణవిని అదనపు కట్నం కోసమే హత్య చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య కేవలం హరిబాబు ఒక్కడే చేశాడా..? లేదా కుటుంబ సభ్యుల ప్రోద్బలం ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు సమగ్రంగా విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో లభించిన క్లూస్, ఫోరెన్సిక్ ఆధారాలు ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించనున్నాయి. వరకట్న వేధింపులు లాంటి కేసుల్లో నిందితులకు కఠినమైన శిక్ష పడితేనే, భవిష్యత్తులో ఇటువంటి అకృత్యాలను అరికట్టే అవకాశం ఉంటుందని పలువురు చెబుతున్నారు.

# రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,: రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని

నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బ్జడెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

మొదటిపేజీ తరువాయి



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ

అవినాశ్‌రెడ్డి.. వివేకా కుమార్తె సునీత మీద చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తప్పులు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. ఈ కేసులో సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని, ప్రధానంగా అవినాశ్‌రెడ్డి పేరును ప్రస్తావించిందని తెలిపారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఎందుకు ఒక్క ఆధారం కూడా బయటపెట్టలేక పోయారని ప్రశ్నల వర్షం కురిపించారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ.. అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా..? ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని.. నిరంతరం పోరాటం సాగిస్తున్నారని.. కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

**•టేకులపల్లి మండలం పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్ .**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో విస్తృత స్థాయిలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో పదవ తరగతి పరీక్షలు, విద్యార్థుల పఠన సామర్థ్యం, పాఠశాల మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు.ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు శాతం, పర్యవేక్షణ చర్యలను సమీక్షించి, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయుల నుండి వివరాలు పొందారు. ఈ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు కేటాయించగా అందరూ హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఏవైనా అవకాశాలు ఉండకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, పరీక్షా పత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అదనంగా, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదు అని హెచ్చరించారు.పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంలో స్లాబ్ పెచ్చులు



ఊడిపోవడం, ఆవరణలో పరిశుభ్రతలేమి ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టంగా సూచించారు.అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను సందర్శించారు. 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదవడంలో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని గమనించి, ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. , పఠన సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది, కాబట్టి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ పాఠశాల కిచెన్ షెడ్, వాటర్ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, ఆర్ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్లకు అవసరమైన మరమ్మత్తులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు స్పష్టమైన



ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై పర్యవేక్షణ చేశారు. ఈ పర్యటనలో భాగంగా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య, నిర్వహించిన వైద్య పరీక్షలు, లబ్ధి పొందిన రోగుల వివరాలను తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా, 100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినట్లు వైద్యులు తెలిపారు. బీపీ, షుగర్, ల్యాబ్ పరీక్షలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తమాలజీ విభాగాల సేవలను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్, ఎంపీడీవో, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన బోధన, బోధనేతర సిబ్బంది,మెడికల్ డాక్టర్ అధికారి వెంకటేష్, డాక్టర్ దేవా, సిహెచ్ఓ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాటం నుంచి కీర్తి శిఖరాలకు---
# రమేష్ కు స్వర్ణనంది...

**•స్వర్ణ నంది ఉగాది పురస్కారం కు ఎంపికైన ఐటీసీ ఉద్యోగి తోకల రమేష్.**

**•గ్రామీణ కళల పరిరక్షణలో విశిష్ట సేవలకు గుర్తింపు -- కోలాటం మాస్టారుగా ప్రత్యేక గుర్తింపు**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఐటీసీ ఉద్యోగి, ప్రముఖ కవి, రచయిత, గాయకుడు మరియు కోలాటం మాస్టారు అయిన తోకల రమేష్ ప్రతిష్టాత్మకమైన "స్వర్ణ నంది ఉగాది పురస్కారం-2026"కు ఎంపికయ్యారు.ఖమ్మం జిల్లా కేంద్రంగా మొగిలి ఏ ఎన్.ఎస్. ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవార్డుకు వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులను ఎంపిక చేస్తున్నట్లు నిర్వాహకులు మొగిలి గుణకర్, నాగసాయిలు తెలిపారు.ప్రాచీన జానపద కళ అయిన కోలాటాన్ని కాపాడుతూ, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేయడంలో తోకల రమేష్ చేసిన సేవలు ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల సాధికారత కోసం ఉచితంగా కోలాటం శిక్షణ ఇచ్చి, వారి ప్రతిభను వెలికితీసి వేదికలపై ప్రదర్శించే




అవకాశాలు కల్పించడం ఆయన సేవలకు మరింత ప్రత్యేకతను తెచ్చింది.
సామాజిక, కళా, సాహిత్య రంగాలలో విస్తృత సేవలందిస్తున్న రమేష్ కు ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 22న ఆదివారం ఖమ్మం ఎన్ఎస్పి క్యాంపులోని రామగిరి ఫంక్షన్ హాల్‌లో ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయనున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు ఎంపికపై తోకల రమేష్ గారు స్పందిస్తూ -- "ఈ పురస్కారం నా మీద మరింత బాధ్యతను పెంచింది. నన్ను ఎంపిక చేసిన కమిటీకి, నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపు.
# అత్యంత అవసరం: జిల్లా అధనపు కలెక్టర్ వేణుగోపాల్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అవగాహన సమావేశం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, న్యాయబద్ధమైన సేవలు మరియు సరైన ధరలకు వస్తువులు అందే విధానాలపై విస్తృతంగా చర్చించారు.మార్చి 15న నిర్వహించే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వినియోగదారుల హక్కుల పరిరక్షణ, న్యాయబద్ధమైన సేవలు, సరైన ధరలకు వస్తువులు అందే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన ప్రజలలో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు .వినియోగదారులు



కొనుగోలు చేసే ప్రతి వస్తువు లేదా సేవకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, అందులో ఉన్న వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా లోపాలు, నాణ్యత సమస్యలు లేదా మోసపూరిత ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే సురక్షితమైన కొనుగోలు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు బాధ్యతాయుత వినియోగదారులుగా మారి, తమ హక్కులను కాపాడుకోవాలని, అలాగే ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తన హక్కులను తెలుసుకొని, బాధ్యతాయుతంగా వస్తువులు మరియు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మోసపూరిత లావాదేవీలను నివారించేందుకు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా తగిన న్యాయం పొందవచ్చని, వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా సురక్షితమైన కొనుగోలు సాధ్యమవుతుందని అన్నారు .ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరులో విద్యార్థులకు ఉచిత దంత, కంటి వైద్య శిబిరం.





**•325 మందికి వైద్య సేవలు -- 27 మందికి దృష్టిలోపం గుర్తింపు**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ప్రజా పాలన--హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మణుగూరులోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ మరియు ఏహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో దంత, కంటి, జనరల్ వైద్య శిబిరం బుధవారం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 325 మంది విద్యార్థులకు కంటి, దంత మరియు సాధారణ వైద్య సేవలు అందించారు. వైద్య పరీక్షలలో 27 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించగా, 15 మంది విద్యార్థులు దంత సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. మిగతా విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని జనరల్ వైద్యులు తెలిపారు.శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ శిబిరంలో ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ గౌరీప్రసాద్, నేత్ర వైద్యాధికారి సంజీవరావు, ఆర్‌పీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ సాయి, ఏజిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత, నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు.

# దివ్యక్షేత్రంభద్రాచలంలో సీతారాములకు కళ్యాణం జరుగుట లేదు.

**జన సముద్రం న్యూస్ మార్చ్ 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానములో గత కొన్ని సంవత్సరములుగా శ్రీ సీతారామచంద్రులకు కళ్యాణ్ణము జరుగుట లేదు. కళ్యాణములో శ్రీరాముడిని రామనారాయణుడిగాను, సీతాదేవిని సీతామహాలక్ష్మిగాను సంభోదిస్తున్నారు. కళ్యాణములో సీత, రాములకు చెప్పవలసిన గోత్ర, ప్రవరలను కూడా మార్పు చేసి చదువుతున్నారు. రాముడికి చెప్పవలసిన వశిష్ఠ గోత్రమును చెప్పకుండా నారాయణుడి గోత్రమును,రాముని ప్రవర అయిన నాభాగుడు, అజుడు మరియు దశరథుని పేర్లు చెప్పకుండా నారాయణుడి ప్రవర చెప్పుతున్నారు.అలాగే సీతాదేవి గోత్రము అయిన గౌతమ గోత్రము కాకుండా లక్ష్మీదేవి గోత్రమును, సీతాదేవి ప్రవర అయిన స్వర్ణరోముడు, హ్రస్వరోముడు మరియు జనకుని పేర్లు చెప్పకుండా లక్ష్మీదేవి ప్రవర చెప్తున్నారు. వందల ఏళ్లుగా భక్త రామదాసు కాలమునుండి వస్తున్న ఆనవాయితీని కాదని దేవాలయములో జరుగుతున్న ఈ ఘోరాన్ని అధికారుల దృష్టికి ఎన్ని మార్లు తీసుకువెళ్లినా మార్పు లేకపోవడముతో కోర్టుని ఆశ్రయించవలసి వచ్చింది. తెలంగాణ హైకోర్టులో 2022 లో రిట్ పిటిషన్ వెయ్యడము జరిగింది. వాదనలు విన్నతరువాత ఏప్రిల్,2024 లో సింగల్ జడ్జి గారు శ్రీమతి శైలజా రామయ్యర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ వారికి అయిదు (5) గురు పండితులతో ఒక కమిటీ వేసి 3 నెలలలోగా రిపోర్ట్ కోర్టుకి సమర్పించమని ఆదేశాలు





ఇచ్చారు. కమిటీవారు తమ రిపోర్టును జూన్, 2024 లో ప్రిన్సిపల్ సెక్రెటరీగారికి సమర్పించడము జరిగింది.సింగల్ జడ్జి ఆర్డరును రద్దు చెయ్యవలసినదిగా ప్రభుత్వ ఉద్యోగి అయిన భద్రాచల దేవస్థానము ప్రధాన అర్చకుడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచిలో రిట్ అప్పీల్ వెయ్యగా ఆ రిట్ అప్పీలును ఫిబ్రవరి, 2025లో డివిజన్ బెంచ్ కొట్టివేసింది. కోర్ట్ ఆదేశాలు ఇచ్చి రెండు సంవత్సరములు అయినా ఇంతవరకు ప్రిన్సిపల్ సెక్రటరీ గారు కమిటీ రిపోర్టును కోర్టుకి సమర్పించలేదు. ప్రాంత ప్రజలు, శ్రీరామ భక్తులు తమ బాధను వ్యక్తపరుస్తూ ఆందోళనలను చేస్తూ ఉన్నా, పిటిషనర్ కమిటీ రిపోర్ట్ సమర్పించమని అభ్యర్థనలను చేసినా కూడా ఖాతరు చెయ్యకపోయేసరికి హైకోర్టులో శ్రీమతి శైలజా రామయ్యర్, ప్రిన్సిపల్ సెక్రటరీ మీద నవంబర్, 2025 లో కోర్టు ధిక్కారణ కేసు కూడా వెయ్యడము జరిగింది. గత రెండు నెలలుగా కోర్టు వారు రిపోర్టును సమర్పించవలసినదిగా చెబుతున్నా సమర్పించకపోవడముతో లీగల్ నోటీసులు కూడా ఇయ్యడము జరిగింది. భద్రాచలంలో ఈనెల 27వ తారీఖున శ్రీరామనవమి నాడు జరిగే కళ్యాణం సీతారామచంద్రులకి జరగాలని భక్తులు ఎంతగానో కోరుకుంటున్నారు. ఈ విషయములో హైకోర్టులో తిరిగి వాదనలు మొదలు అయ్యాయి. సీనియర్ అడ్వకేట్ శ్రీ డి. సీతారామమూర్తి గారు పిటిషనర్ తరఫున మార్చి 16,17 18 తేదీలలో తమ వాదనలు జస్టిస్ సూరేపల్లి నంద గారి బెంచ్ ముందు వినిపించారు. తిరిగి 23 మార్చి కి కేసు వాయిదా పడింది. ఆ రోజు కూడా వాదనలు కొనసాగుతాయి.ఈ సమాచారాన్ని సీనియర్ హైకోర్టు అడ్వకేట్ శ్రీ డి. సీతారామమూర్తి గారు అందచేశారు. Senior High Court lawyer: Sri. D. Sitarama Murthy (9705109997).

# శ్రీ శివ శంకర మహామాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు ...



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 18 జనసముద్రం దినపత్రిక ఉప్పల్ ఇంచార్జ్:-**

ఉప్పల్ శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో పాల్గుణ మాస అమావాస్య సందర్బంగా అమ్మవారి విశేష పూజలు,పడి,అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్షపతి, రాజగోపాల చారి, పవన్,చోల్లేటి శ్రీనివాస్,శ్రీధర్,మందుముల అంజిరెడ్డి,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,బజార్ జగనాథ్ గౌడ్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి,గౌతమ్,జగన్,నర్సింహా రెడ్డి,శేఖర్,రావి,శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్, మహేష్, జగన్,బిక్షపతి, రామ్ ప్రకాష్, గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్, లక్ష్మణ్,సంతోష్ కుమార్, బంటి, శ్రీను, శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్, వెంకటేష్, తదితర భక్తులు పాల్గొన్నారు.




# “ఇసుకపై మాఫియా పేటెంట్ ----
# అశ్వాపురంలో కొత్త సంస్కృతి...?

- గోదావరి తీరంలో దోపిడి --- అశ్వాపురంలో ఇసుక కోసం ప్రజలు ఆర్తనాదం....!
- అశ్వాపురంలో ఇసుక మాఫియా దందా విస్తృతి... పేదలపై భారంగా మారిన బ్లాక్ మార్కెట్!
- ప్రభుత్వ ఇసుక అందుబాటులో లేక ప్రజలు అక్రమ దందాపై ఆధారపడాల్సిన పరిస్థితి..
- గోదావరి రేవుల నుంచి యదేచ్ఛగా ఇసుక తరలింపు... అధికారులు మౌనం?
- ట్రాక్టర్ ఇసుకకు 3000--3500 వసూలు... ఇందిరమ్మ లబ్ధిదారుల నడ్డి విరుస్తున్న దందా...
- స్థానిక అవసరాలు తీర్చకుండానే ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా..
- మండలంలో అక్రమ ఇసుక రవాణా పోలీసులకు తలనొప్పిగా మారింది..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలంలో అక్రమ ఇసుక దందా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గోదావరి నది పరివాహక




ప్రాంతంలో విరివిగా ఇసుక లభ్యమవుతున్నప్పటికీ, ప్రభుత్వ పరంగా సరఫరా లేకపోవడంతో ప్రజలు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

చింతిర్యాల--అమ్మగారిపల్లి గోదావరి రేవుల నుంచి పట్టపగలే భారీగా ఇసుక తరలింపులు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ రవాణాపై రెవెన్యూ, మైనింగ్ శాఖలు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొందరు అక్రమ వ్యాపారులు గోదావరి ఇసుకపై అనధికార ‘పేటెంట్ హక్కులు’ సంపాదించినట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలో ఇసుక అవసరాలు తీరాల్సిన చోట, స్థానిక ప్రజలకు సరఫరా లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అనుమతులతో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు ఇసుక అందించే అవకాశమున్నప్పటికీ, అలాంటి చర్యలు ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. ఫలితంగా కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ వ్యాపారులు అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ప్రస్తుతం ఒక ట్రాక్టర్ ఇసుకకు ?3000 నుంచి ?3500 వరకు వసూలు చేయడం పేదలకు భారంగా మారింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ ధరలతో ఇల్లు నిర్మాణం పూర్తి చేయలేక ఇబ్బందులు పడుతున్నారు.



### “పేదల రక్తం తాగుతున్న ఇసుక మాఫియా” అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, మండలంలో అవసరాలకు సరిపడే ఇసుక ఉన్నప్పటికీ, గిరిజన సొసైటీల ద్వారా వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు తరలిస్తుండగా అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక అవసరాలను పట్టించుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది.

స్థానిక అవసరాలను విస్మరించి, కొందరు నాయకులు “మేము చెప్పిందే రేటు” అంటూ ఇసుక ధరలను నియంత్రిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. రెవెన్యూ కార్యాలయాన్ని కాకుండా అక్రమ వ్యాపారులను సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొనడం కొత్త సంస్కృతిగా మారిందని వారు విమర్శిస్తున్నారు.

### ప్రజల డిమాండ్:

అశ్వాపురం మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందాను అడ్డుకోవడంతో పాటు, ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇసుకను సరఫరా చేసి పేదలకు తక్కువ ధరలో అందించాలని స్థానికులు, ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో సింహభాగం కేటాయించాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు

**ఎల్కతుర్తి, మార్చి 18 (జనసముద్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న వార్షిక బడ్జెట్‌లో పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు కోరారు. బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏడాది విద్యా, వైద్య రంగాలకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ప్రభుత్వ విద్యా, వైద్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. దీని వల్ల అనగారిన వర్గాల పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.ప్రజాపాలన ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్‌లో విద్యా, వైద్య రంగాలకు కనీసం 30 శాతం పైగా నిధులు కేటాయించి తమ చిత్తశుద్ధినినిరూపించుకోవాలని ఆయన సూచించారు.



గత రెండేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా యువతకు స్వయం ఉపాధి పథకాలు అందక నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. యువతను మోసం చేయకుండా రాజీవ్ యువ వికాస్ పథకానికి తగిన నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, రైతు కూలీలు, అసంఘటిత కార్మికులు, పంచాయతీ మరియు మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. చిన్న తరహా పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించారు.గత వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన నిధుల వినియోగంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరపాలని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే బడ్జెట్ కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ము కాసే విధంగా కాకుండా పేదరిక నిర్మూలనకు తోడ్పడే విధంగా ఉండాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు కోరారు.

# నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన పినపాక మండల విద్యార్థులు.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చ్ 18.**

నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొందడం అనేది చాలా మంది గ్రామీణ మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల కల. కానీ ఈ పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో వారు ఎదుర్కొనే కష్టాలు కూడా చాలా ఉంటాయి. కానీ ఎటువంటి ఆటంకాలు ఎదురైనా క్రమశిక్షణ, చదువుపై పట్టుదలతో ఆ ఇద్దరు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేసి నవోదయ పాఠశాలలో సీటు సాధించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రానికి చెందిన గనగాని ప్రవీణ్-స్రవంతి దంపతుల కుమారుడు గనగాని జస్వంత్ గౌడ్ ,ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన



బుయ్యవరపు భాస్కర సూరి- రమ్య దంపతుల కుమారుడు బుయ్యవరపు దేవి శ్రీ చరణ్, పొట్లపల్లి గ్రామానికి చెందిన శేరు మహిపాల్ కుమార్తె శేరు వేదాన్సిక నవోదయ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిప్రభుత్వం బుధవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ ఘనత సాధించారు. ఇదే మండలంలో రాధికా కాన్సెప్ట్ స్కూల్, ఎక్సలెంట్ భాషా హై స్కూల్, సెయింట్ మేరీ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న ఈ విద్యార్థులు పట్టుదలతో చదివి వేలాదిమంది పోటీపడిన ఈ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంలో మునిగితేలారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణమైన విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడం ద్వారానే ఇది సాధ్యమైందని పాఠశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. నవోదయ సీటు సాధించిన విద్యార్థులను గ్రామస్తులు, ప్రైవేటు పాఠశాలల అధ్యాపక సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

### ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు:-బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శ్రీను

**జనసముద్రం న్యూస్ మార్చి 18: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రజలందరికీ శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా బిఆర్ఎస్



పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను ప్రజలందరికి హృదయపూర్వక తెలుగు సంవత్సరాది ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో ఈ కొత్త ఏడాది సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ప్రజలందరి జీవితాలు సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ, విజయపథంలో సాగాలని కోరారు.

### తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు:-(ఆర్టీఐ) కొర్ర కిషన్ నాయక్

**జనసముద్రం న్యూస్ మార్చి 18: డిండి :-**

తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యంగా సమాచార హక్కు చట్టం కార్యకర్తలకు శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని కొత్త తండాకు చెందిన (ఆర్టీఐ) ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ హృదయపూర్వక తెలుగు సంవత్సరాది ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల జీవితాల్లో ఈ కొత్త ఏడాది సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే,ప్రజలందరి జీవితాలు సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ,విజయపథంలో సాగాలని కోరారు.?ముఖ్యంగా సమాచార హక్కు చట్టం



ద్వారా సామాన్యుడికి బలం చేకూర్చేందుకు కృషి చేస్తున్న కార్యకర్తలందరూ ఈ ఏడాది మరింత ఉత్సాహంతో,పారదర్శకమైన సమాజం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.లోకమంతా సుభిక్షంగా ఉండాలని,రైతాంగం పాడిపంటలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మమధుకర్18, 2026:**

10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం మంచిర్యాల జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠ్యాంశాలలో వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల కొరకు వేసవిలో సమ్మర్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో పాటలు, ముత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రామ్ నగర్ ప్రాంతంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్షల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులలో సమయపాలన పాటించాలని తెలిపారు. కార్యాలయ టైపిస్ట్ ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంపై షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారిని ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలలోని భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ఆర్.ఓ. ప్లాంట్ ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఉగాది సంబరాలు.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 18.**

ఉగాది పండుగ సందర్భంగా పినపాక మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ఉగాది విశిష్టత, కొత్త సంవత్సర ఆరంభం గురించి వివరించారు. పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు



వేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 18, 2026 :

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్న కార్యక్రమం పురోగతిని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్‌లో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాల





నిర్వహణ తీరును పరిశీలించి శుభ్రత పనుల నిర్వహణ తీరుపై స్థానిక ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా కాలువలు పొంగి పొర్లడంతో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఇంటి నిర్మాణంలో అవలంబించవలసిన నిబంధనలను లబ్ధిదారులకు వివరించాలని అధికారులను సూచించారు. అంగన్వాడీ, సీతారాంపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస స్థితిగతులను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి,

**•మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 18, 2026 :

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.





18 సంవత్సరాల వయసు నిండి అర్హత గల ప్రతి పౌరుడి వివరాలు ఓటరు జాబితాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, అనర్హులు, డూప్లికేట్ నమోదు, మరణించిన, చిరునామా మారిన వారి వివరాల తొలగింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ దిశగా జిల్లా అధికారులు అవసరమైన మార్గదర్శకాలను అందించాలని తెలిపారు. ఫారం-6 (కొత్త ఓటరు నమోదు), ఫారం-7 (పేరు తొలగింపు), ఫారం-8 (సవరణ/మార్పు) దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరమైన చోట ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వృద్ధులు, వికలాంగులు, బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు,

**•మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కలముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 18, 2026: మంచిర్యాల జిల్లాలోని షెడ్యూల్ కులమునకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కలముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 185 యూనిట్లు, ఈ. వి. త్రిచక్ర వాహనం (సరుకు రవాణా/ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కలిపించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 91 యూనిట్లు అందించడం



జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 60 శాతం రాయితీ, 40 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా జారీ, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి), వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సం.లు, వ్యవసాయ పథకాలకు 21-60 సం.లు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు/ గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం), బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు), పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోగా వాదీవీమీ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్-3ఎ బ్లాక్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దుర్గమ్మ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండల పరిధిలోని ఎర్రబెట్టుతాండా గ్రామంలో ఈ నెల 23 నుండి 24 వరకు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు దుర్గమ్మ కళ్యాణ మహోత్సవనికి రావాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందు నాయక్,ఉపసర్పంచ్ బాలు నాయక్,బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్,సుధాకర్ నాయక్,లక్ పతి నాయక్,లింగం నాయక్,బిఆర్ఎస్వి



జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,నాయకులు రాజేష్ దేవేందర్,ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి "నో" చెప్పండి,





**సహాయ పర్యావరణ ఇంజనీర్, నోడల్ అధికారి సిహెచ్.వీరేష్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 18, 2026:

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి "నో" చెప్పాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ సంస్థ సహాయ పర్యావరణ ఇంజనీర్, నోడల్ అధికారి సిహెచ్.వీరేష్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.కె.ఎం. డి. ఈడి. కళాశాలలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి సిహెచ్. వీరేష్, మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టం కలుగుతుందని తెలిపారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు పాటించవలసిన నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై వివరించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు కొత్త బట్టల పంపిణీ

ఎల్కతుర్తి, మార్చి 18(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు కొత్త బట్టలు పంపిణీ చేసే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూరారం గ్రామ ముస్లిం సోదరులు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, పీసీసీ సభ్యులు బొమ్మనపెల్లి అశోక్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) అధ్యక్షులు సంతాజీకి శాలువాలతో సత్కారం చేశారు. అనంతరం సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు బచ్చు శ్రీధర్ రావు సమక్షంలో ముస్లిం సోదరులకు కొత్త బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో ముస్లింలు అధికంగా నివసించే గ్రామాలలో సూరారం గ్రామం ముఖ్య మైనదిగా గుర్తింపు పొందిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలసి పండుగలను ఆనందంగా జరుపుకోవడం సమాజానికి మంచి సందేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు



కమిటీ అధ్యక్షులు రియాజుద్దీన్, క్యాషియర్ దస్తగిరి, గ్రామ సర్పంచ్ భర్త బాషబోయిన కొంరయ్య యాదవ్, వార్డ్ సభ్యులు షీరిన్, జాబిద్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొలుగూరి భాస్కర్, అంబాల శ్రీకాంత్ (బక్కి), కుర్రపెద్ద ప్రకాష్, బొల్లెపోగు రమేష్ బాబు, వెంకటేష్, బావుపేట సర్పంచ్ రవీందర్ గౌడ్, ఎల్కతుర్తి కెడీసీ బ్యాంక్ డైరెక్టర్ పబ్బా మహేందర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి వినతిపత్రం

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు**

ఎల్కతుర్తి మార్చి18(జనసముద్రం)

రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని వారు కోరారు. వినతిపత్రంలో రైతు సంఘం నాయకులు పలు డిమాండ్లు ఉంచారు. రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల రూపాయల పైబడిన పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు. మొక్కజొన్న పంటనుమద్దతు ధర ప్రకారం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కు రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులకు రక్షణ కల్పించాలని తెలిపారు. ఇటీవల గాలి, వానలు మరియు తుఫానుల కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. సాదా బైనమా ద్వారా సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై



ట్రాక్టర్లు మరియు వ్యవసాయ పనిముట్లు అందించాలన్నారు. అదేవిధంగా సహకార సంఘాల ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కోరారు. యూరియా యాప్ వినియోగంపై ప్రభుత్వం రైతులకు సరైన అవగాహన కల్పించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు నెట్టెం నారాయణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు, రైతు సంఘం సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రావు, జిల్లా నాయకులు పొన్నగంటి అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు:- బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు

జనసముద్రం న్యూస్ మార్చి 18: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల ప్రజలకు,పార్టీ శ్రేణులకు మరియు ప్రజలందరికీ బిఆర్ఎస్ పార్టీ డిండి మండలాధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలు తమ వ్యవసాయ పనులను ఉగాది నుండి కొత్తగా ప్రారంభిస్తారని,వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది



నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై,వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరి జీవితంలో షడ్రుచులను ఆహ్వాదిస్తూ ప్రతి సందర్భాన్ని వివేచినతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని అన్నారు. సమృద్ధిగా పంటలు పండి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

# ఏపీలో చిన్న కాంట్రాక్టర్లకు ఊరట.. రూ.2 వేల కోట్ల బిల్లులు విడుదల

అమరావతి: ఏపీ వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టిన గుత్తేదారులకు ఊరట లభించింది. 50 వేలమంది చిన్న కాంట్రాక్టర్లకు రూ.2 వేల కోట్ల బిల్లుల చెల్లింపునకు ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఉగాది నాటికి కొన్ని బిల్లులు చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రణాళికాబద్ధంగా బకాయిలు చెల్లించాలన్నారు.

దీంతో బిల్లుల చెల్లింపులపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రెండు రోజులుగా కసరత్తు చేశారు. చిన్న కాంట్రాక్టర్లకు ఊరట ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బిల్లులను విడుదల చేసింది. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎస్డీఆర్ఎఫ్-ఎస్డీఎంఎఫ్ వంటివాటి కింద పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించనున్నారు. రూ.కోటిలోపు పనులు చేపట్టిన వారే అత్యధికంగా ఉన్నారని ఆర్థికశాఖ వెల్లడించింది.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం,

**•మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 18, 2026:

గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు





చేయాలని, ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ, తనిఖీలు, రికార్డులు, సి సెక్షన్ ఆడిట్, తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము, స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని, స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని, లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని, ఆసుపత్రి సర్టిఫికెట్లు, సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు. నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి సర్టిఫికెట్ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరములలో లింగ నిర్ధారణ పరీక్షల పైన అవగాహన కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్, నోడల్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, డా. ప్రసాద్, డా. సుధాకర్, కమిటీ సభ్యులు డా. రాజ్ కిరణ్, రాంప్రసాద్, డా. ప్రశాంతి, సీనియర్ అసిస్టెంట్ హారిక, లింగారెడ్డి, లక్ష్మణస్వామి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా పౌర సంబంధాల శాఖ సిబ్బంది సంపత్, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దొబ్బల లక్ష్మిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**•ఓపెన్ హార్ట్ సర్జరీ అనంతరం కోలుకుంటున్న లక్ష్మి ఆరోగ్యంపై ఆరా**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య సతీమణి శ్రీమతి దొబ్బల లక్ష్మి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న లక్ష్మి ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, ఏఎం చారీ, గుండ్ల వెంకటేశ్వర్లు, ఎస్ గణేష్ రెడ్డి, బొజ్జా త్రిమూర్తులు, భాగం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ పరీక్షల కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

చింతపల్లి, మార్చి 18: జనసముద్రం న్యూస్ ప్రతినిధి.

చింతపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రతి కేంద్రంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని మోహరించి, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించామని,




అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. పరీక్షల సమయాల్లో కేంద్రాల పరిసరాల్లో అనవసరంగా గుమికూడకుండా ప్రజలకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పోలీసుల అప్రమత్తతతో పరీక్షలు శాంతియుతంగా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు

# మౌలాలిలో ఘనంగా ఇఫ్తార్ విందు - పాల్గొన్న కేటీఆర్ మరియు ప్రజా ప్రతినిధులు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ మార్చి 18

మౌలాలి డివిజన్ పరిధిలోని మనీషా కన్వెన్షన్ హాల్‌లో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు పలువురు కీలక నేతలు పాల్గొన్నారుమర్రి రాజశేఖర్ రెడ్డి - మల్కాజిగిరి ఎమ్మెల్యే ?వివేకానంద గౌడ్ - కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ?స్థానిక కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు మరియు పెద్ద



సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం గంగా-జమున తహజీబ్‌కు నిలువుటద్దమని, అన్ని పండుగలను ఇక్కడ ప్రజలు కలిసిమెలిసి జరుపుకుంటారని కొనియాడారు. రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇఫ్తార్ సమయంలో ముస్లిం సోదరులతో కలిసి నేతలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. లోక కల్యాణం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం దువా చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో సోదరభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ విందులో పాల్గొన్న ముస్లిం పెద్దలు మరియు ప్రజలకు కేటీఆర్ మరియు ఎమ్మెల్యేలు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు.

# మంచి మార్పుకు ఈ ' పరాభవ ' సుగమం పలకాలి...

**- చందాయిపేట, చేగుంట మండల ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు...**

**- మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ .....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 18 ( జన సముద్రం న్యూస్):-



తెలుగు నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ, ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటూ, తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సరం లో ఆధ్యాత్మిక భావన పరిడ విల్లాలని మనలో మంచి మార్పుకు పరాభవ సుగమం పలకాలన్నారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లోఈ యేటా వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సరం శుభాకాంక్షలు -- భక్తులకు వేదాశీర్వచనంతో శుభాశీస్సులు

**•సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ అర్చకులు**

ఎల్కతుర్తి మార్చి18(జనసముద్రం)

తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది సందర్భంగా ప్రారంభమవుతున్న శ్రీ పరాభవ నామ సంవత్సరం (2026--2027) కు వల్భాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి భక్తులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగతోనే కొత్త తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని, ఈ సంవత్సరం పేరు పరాభవ నామ సంవత్సరం అని పంచాంగంలో పేర్కొనబడిందని తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఉగాది రోజున ఆలయాలలో పంచాంగ శ్రవణం నిర్వహించడం సంప్రదాయమని, భక్తులు దేవుని దర్శనం చేసుకుని వేదాశీర్వచనాలు పొందడం ద్వారా సంవత్సరాన్ని శుభంగా ప్రారంభించుకోవాలని సూచించారు. ఉగాది పండుగ వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే పర్వదినంగా భావించబడుతూ, కొత్త ఆశలు, కొత్త సంకల్పాలకు శ్రీకారం చుట్టే రోజు అని వివరించారు. శ్రీ పశుపతినాథ్ స్వామి అనుగ్రహంతో ఈ నూతన సంవత్సరంలో భక్తులందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సంతోషాలు కలగాలని ఆయన ప్రార్థించారు. సమాజంలో సత్సంకల్పాలు పెరిగి, ప్రజలందరూ ధర్మమార్గంలో నడుచుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని వేద మంత్రాలతోఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు మరియు యావత్ ప్రజానీకానికి శ్రీ పరాభవ నామ సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు సనాతన సంప్రదాయాలను పాటిస్తూ ఆధ్యాత్మికతతో జీవించాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో ముందస్తు ఉగాది వేడుకలు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 18, 2026:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం రోజున ముందస్తు ఉగాది వేడుకలు సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు, ఉగాది వేడుకలకు ముఖ్య అతిథిగా పంచాంగ ప్రవచనకర్త, తెలుగు విభాగాధిపతి , అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్. హరీష్ కుమార్ , హాజరై పంచాంగ ప్రవచనం నిర్వహించారు. ఆయన ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించడంతో పాటు తిథి, నక్షత్రాల గురించి విశదీకరించి విద్యార్థులకు సాంప్రదాయ జ్ఞానాన్ని అందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి, కార్యక్రమాన్ని అభినందించి, ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధనా మరియు బోధనేతర సిబ్బంది అందరూ సంపూర్ణ సహకారం అందించారు. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. ఉగాది సందర్భంగా ప్రత్యేక వంటకాలైన ఉగాది పచ్చడి, బూరెలు, పులిహోరలను కళాశాలలోనే అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి తయారు చేసి అందరూ ఆనందంగా ఆస్వాదించారు.







# ఉచితంగా అందించాల్సిన వైద్యానికి ఖరీదు ఎందుకు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 18

ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో పశు వైద్యశాలలో పశువులకు వైద్యం ఉచితంగా అందించాల్సినా వైద్యులు రైతుల పశువులు రోగాల బారిన పడినవి అని వైద్యశాలకు వస్తే ఉచితంగా వైద్యం చేయాల్సిన పశు వైద్యులు రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు ఉచితంగా అందించాల్సిన వైద్యానికి ఎందుకు ఖరీదు కట్టాలి అని వైద్యులను అడిగితే ప్రభుత్వ పశు వైద్యశాలలో



మందులు లేవని ప్రభుత్వం అందించడం లేదని ప్రైవేట్ ఆస్పత్రిలో తెచ్చుకోవాలని రైతులను ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారు పశు చికిత్స వైద్యులు అదే కాకుండా రోగాల బడిన పశువులకు సూదులు ఇస్తూ ఒక్కొక్క రైతు వద్ద నుండి 200 రూపాయలు తీసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. అక్రమంగా రైతులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్న పశు చికిత్స వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ రైతులు జిల్లా వైద్యాధికారులను కోరుతున్నారు. ఆర్థిక దోపిడికి గురి చేస్తున్న వైద్యులను వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మళ్లీ ఇలాంటి ఆర్థిక దోపిడీకి పాల్పడితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు

# దివ్యాంగులకు వృద్ధులకి ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయించాలి

**•టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డైనమిక్ లీడర్ శీతల రోషపతి**

జనసముద్రం న్యూస్ మార్చి 19 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లని ఉగాది శ్రీరామనవమి లేదా వచ్చే నెల మొదటి వారంలో సీఎం సమక్షంలో ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లని అర్హులేని వారికి ఇచ్చే క్రమంలో దివ్యాంగులకు వృద్ధులకి కింద వరుసలో ఇవ్వాలని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అధికారులను ప్రభుత్వాన్ని కోరారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ముహూర్తం రానే వచ్చిందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సుదీర్ఘ పోరాటం చేసి ఎండోమెంట్ భూమి సేకరణ చేసి దేవుడు గుట్ట వద్ద 2160ఇండ్లు ని కట్టడం గర్వించదగ్గ





విషయమన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో కాల్వకట్ట రోడ్ల పక్కన తొలగించిన వారికి ప్రథమ ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంకన్న రాము స్వరూప రాము మనీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల రహిత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 18**

సమస్యల రహిత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు.

బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.

అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలను కూటమి ప్రభుత్వం పంచుతుందని చెప్పారు చంద్రబాబు నేతృత్వంలో ఒక ప్రశాంత వాతావరణంలో పండుగలాగా అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నీవర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా , మార్చి 18**

అన్నీ వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో చొప్పవరపు వెంకాయమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్(48000) నగదు చెక్కును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., అనారోగ్యంతో ఆపదలో ఉన్న ఎందరో అభగ్యులకు సహాయ నిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్ రెడ్డి జీర్ణించుకోలేక కూటమి పార్టీలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం మాజీ కోఆప్షన్ తండ మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తదితర కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గం మరియు రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 18,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాదిపండుగ ప్రతిఇంటఆనందం నింపాలని ఆకాంక్షించారు, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,

సుఖసంతోషాలతో కుటుంబాలతో కలిసి పండుగను జరుపుకోవాలని సూచించారు, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సంపదలు కలగాలని ఆకాంక్షించారు, ఉగాది కొత్త సంవత్సరానికి శుభారంభమని ఆమె పేర్కొన్నారు, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, విజయాలు రావాలని కోరారు, సమాజంలో ఐక్యత, సౌహార్దత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా అందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యునిగా తగ్గుపర్తి చందు ఎన్నిక



**జనసముద్రం న్యూస్ ,ఉరవకొండ మార్చి 18**

విశాఖపట్నంలో నిన్న జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశాల్లో అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన విద్యార్థి నాయకుడు తగ్గుపర్తి చందు రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికతో జిల్లా స్థాయిలో ఆయనకు మరింత గుర్తింపు లభించింది.

ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నుకున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి గారితో పాటు జిల్లా నాయకత్వం అందించిన మద్దతు తనకు ఎంతో ప్రేరణనిచ్చిందని అన్నారు.

రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

అలాగే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం దశలవారీగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.


# టెక్నాలజీతో రూ. 1.56 కోట్ల విలువైన మొబైల్స్ రికవరీ చేశాం : డిఐజి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 18:-**

అన్నమయ్య జిల్లా పోలీసులు భారీ ఎత్తున చోరీ, జారవిడచుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మదనపల్లె నూతన ఎస్పీ కార్యాలయంలో డిఐజి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. టెక్నాలజీని ఉపయోగించి చోరీ కాబడిన మొబైల్ ఫోన్లతో పాటు, జారవిడచుకున్న మొబైల్ ఫోన్లను రూ.1.56,36 కోట్ల విలువైన 716 తమ టెక్నీకల్ సిబ్బంది తిరిగి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అవన్నీ బాధితులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్, ఏఎస్పి వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో నూతన ఎస్పీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 18:-**

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో బుధవారం నూతన జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ప్రారంభించారు. నూతన ఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి, ఎమ్మెల్యే షాజహాన్ భాషాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్పీ కార్యాలయంతో పాటు అడిషనల్ ఎస్పీ, డిసిఆర్బీ, ఐటికోర్ టీం, కాన్ఫరెన్స్ హాల్, ఏఆర్ డిఎస్పీ కార్యాలయాలను ప్రారంభించారు.

# దివ్యాంగుల ఆత్మనిర్భరతకు “దివ్యాంగ శక్తి”..!

- **వికలాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!**
- **ఉగాది కానుకగా దివ్యాంగులకు చంద్రబాబు వరాలు..!**
- **ఉచిత బస్ ప్రయాణం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే జూలకంటి..**





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 18**

రాష్ట్రంలోని దివ్యాంగుల ఆత్మనిర్భరతకు దివ్యాంగ శక్తి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక హామీ అయిన దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఆర్టీసీ బస్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, బస్ కు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్ లో ప్రయాణిస్తున్న దివ్యాంగులకు కండెక్టర్ తో టికెట్ కొట్టించి, అందజేశారు. వారితో ముఖాముఖిగా మాట్లాడుకుంటూ.., మాచర్ల నుంచి వెల్దుర్తి వరకు బస్ లో ప్రయాణించారు.

**వికలాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!**

కూటమి ప్రభుత్వంలో వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. దివ్యాంగుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, కూటమి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, దివ్యాంగులకు అధిక మొత్తంలో పెన్షన్ పెంచి అందిస్తోందన్నారు. రాష్ట్రం అప్పుల భారంలో ఉన్నప్పటికీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తుంటే.., వైసీపీ జీర్ణించుకోలేక రాజకీయ దురుద్దేశంతో కోర్టులో కేసులువేసిఅడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

**ఉగాది కానుకగా దివ్యాంగులకు చంద్రబాబు వరాలు..!**

గత ఏడాది అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంద్రధనస్సు పేరిట దివ్యాంగులకు ఆరు పథకాలను ప్రకటించారని ఎమ్మెల్యే జూలకంటి గుర్తు చేశారు, ఆర్థిక, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకాన్ని అమలు చేసి.., వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి వరకు బస్ లో ప్రయాణించిన అనంతరం దివ్యాంగులందరికీ దగ్గరుండి మరి భోజన వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 18:**

మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌కు సంబంధించిన ఐదేళ్ల పదవీకాలం 2021 మార్చి 18 నుండి 2026 మార్చి 17 సాయంకాలం వరకు కొనసాగి, నిర్ణీత గడువు నాటికి పూర్తయినది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ సంస్థలలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన దృష్ట్యా, పరిపాలనలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించనున్నది.

ఈ క్రమంలో మదనపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు నియమితులయ్యారు.

బుధవారం ఉదయం మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావ్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు మదనపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు





అందుతున్న సేవలను మరింత మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నామని తాగునీటి సరఫరా, పారిశుధ్యం, కాలువల శుభ్రత, చెత్త నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే నగర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

అలాగే, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూవేగవంతంగాచర్యలుతీసుకుంటామ ని పేర్కొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని, వాటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మున్సిపల్ పరిపాలన పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని వెల్లడించారు.

ఈ సందర్భంగా మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావ్ కు మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలకు

## శ్రీ పరాభవ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు-నిస్సార్ అహమ్మద్

**జనసముద్రం న్యూస్ మదనపల్లి, మార్చి 18:-**

“తెలుగు వారి కొత్త సంవత్సరం, ఇంటింటా సిరిసంపదలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హ్యాపీ ఉగాది!“ మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సరం మీ జీవితంలో ఆరోగ్యం, ఆనందం, సిరిసంపదలు మరియు విజయాలను నింపాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు. ఉగాది పచ్చడి రుచుల మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా జీవితంలోని అన్ని అనుభూతుల కలయికతో సంతోషంగా సాగాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్



అహమ్మద్ ఆకాంక్షించారు. “కొత్త చిగుర్ల మాదిరిగా, మీ జీవితంలో కూడా కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలు చిగురించాలనికోరుకుంటూమదనపల్లె నియోజకవర్గ ప్రజలకు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలకు సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది రుచులు మీ జీవితాన్ని సమృద్ధిగా తీపితో నింపాలి.

ఈసంవత్సరం మీకుఆనందం మరియు శ్రేయస్సుతో నిండి ఉండాలని ఆశిస్తున్నాను!“ అని అన్నారు.

ఈ పండుగ రోజు, జీవితం అంటే కేవలం తీపి మాత్రమే కాదు, కష్టం, సుఖం, ఆనందం, బాధల మిశ్రమం అని తెలిపే ఉగాది పచ్చడి మనకు సమతుల్యతను నేర్పుతుంది. ఈ పవిత్ర దినాన కొత్త పనులను ఆరంభించి, ఆనందంగా సాగాలని కోరుకున్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియకాల చట్టం చేయాలి:ఆదివాసీ జెఏసీ

**జిల్లా ఇంచార్జి జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి తేది 18**

అల్లూరి జిల్లా పాడేరు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యో నియమకాల చట్టం చేయాలని ఏప్రిల్ 3 న పాడేరులో జరిగే ఆదివాసీ సత్య గ్రహ యాత్ర భారీ ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి అల్లూరి సీతరామరాజు జిల్లా చైర్మన్ రామరావుదొర పిలుపునిచ్చారు.

మండలంలోని దొడ్డవరం గ్రామం నుంచి ఆదివాసి సత్యాగ్రహ యాత్రను ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రామరావుదొర మాట్లాడుతూ సత్య గ్రహయాత్ర

ఈ రోజుతో 128వ రోజుకు చేరుకుందని, రాష్ట్రంలో అనేక గ్రామాలను పర్యటిస్తూ, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకల చట్టం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయడం కోసం ఆదివాసి ప్రాంత ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసీలకే కల్పించేలా చట్టం చేస్తామని పలు సందర్భాల్లో ఆదివాసి ప్రాంతాల పర్యటనలోహామీ ఇచ్చి ఇప్పుడు మరిచిపోయారన్నారు. 2025 ఆగస్టు 9 న పాడేరు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు ఈ చట్టం చేస్తామని ఆదివాసి జేఏసీ కి, ఆదివాసులకు హామీ ఇచ్చారన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేసేంతవరకు ఆదివాసులందరూ ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

ఈ చట్టం చేయడం ఆదివాసులకు చారిత్రక



అవసరమే కాదు కూటమి ప్రభుత్వం యొక్క గురుతర బాధ్యత కూడా అని రామారావు దొర అన్నారు.

అలాగే ఏజెన్సీ చట్టాలు రాజ్యాంగ పరిధులు పరిగణలోకి తీసుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం కూర్పు లో స్టేట్ కేడర్ పోస్టులలో 30శాతం, జోనల్ కేడర్ పోస్టులలో 50శాతం, లోకల్ కేడర్ పోస్టులన్నిటిని స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసే విధంగా సమగ్రమైన చట్టం చేయాలని పలుదఫాలుగా ప్రభుత్వం తో జరిపిన చర్చలలో ఆదివాసి జేఏసీ స్పష్టం చేసింది, ఇప్పటికైనా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే, గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా మరో మారు ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరగనుందని ఆదివాసి జేఏసీ హెచ్చరిస్తుంది. కావున కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే , షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే ఆదివాసి జేఏసీ ఉద్యమాలు తీవ్రతరం చేసి ప్రభుత్వనికి డిమాండ్ చేస్తామని హెచ్చరించారు.ఆదివాసీ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు మాట్లాడుతూ జిఓ నెంబర్ 3 రద్దు చేయడంతో ఆదివాసీలకు తీవ్ర నష్టం జరిగిందని, గిరిజన సలహా మండలి (టిఎసి)ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ చట్టాలైనా భూబదాలయింపు నిషేధ చట్టం,పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ చట్టాలను సక్రమంగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ నాయకులు నర్సి పాపారావు, మాకాడ బూరుగులయ్య, సురబోయిన అశోక్ లాల్, వంజరి శంకురమ్మ, జేఏసీ మీడియా ప్రతినిధి మరియు గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మణుగూరు బాబుజీ, పార్థసారథి, స్వామి,మడపల వెంకటేష్, కాకూరి లక్ష్మణ్, జలుమూరి శ్రీను,సాగిన కొండమ్మ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మంప, గంగవరం, రేవళ్ళు, కొయ్యూరు, చింతలపాలెం, రాజేంద్ర పాలెం తో పాటు వివిధ గ్రామాలకు ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రథం వెళ్లి ఏప్రిల్ 3 వ తారీకున పాడేరులో జరిగే ర్యాలీ విజయవంతం చేయాలని ప్రచారం చేసారు.

# లీలావతిలో ఘనంగా ఉగాది వేడుకలు.



**మైలవరం, మార్చి 18: జన సముద్రం న్యూస్ ప్రతినిధి: ( జి అశోక్)**

నూతన పరాభవ తెలుగు సంవత్సరాదిని ఆహ్వానిస్తూ స్థానిక శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో బుధవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ తెలుగు వారికి చాలా ప్రాముఖ్యమని అన్నారు. పేరులోనే పరాభవమని చెడుపై సాధించిన మంచికి, అలాగే చెడుని పారద్రోలటానికి ఈ పరాభవ నామ సంవత్సరం అందరికీ ఆనందాలను కలుగజేస్తుందని అన్నారు. ఈ పండుగనాడు విద్యార్థులు తమ పుస్తకాలకు, వ్యాపారస్తులు వారి వ్యాపార పుస్తకాలకు దస్తారాలను ఏర్పాటు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ వేషధారణలను ధరించి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముందుగా దైవానుగ్రహాన్ని పొంది షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారుచేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి జజ్జనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ విశిష్టతతో టీచర్స్ కు ఉగాది కానుక

## ఎన్ ఆర్ ఐ స్కూల్ ఇఫ్తార్ విందులో పాల్గొని టీచర్స్ కు చీరలు బహుకరించిన అల్తాఫ్ బాబా.



**మైలవరం మార్చి 18: జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

కొండపల్లి పట్టణం లో ఎన్నారై విద్యాసంస్థల ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ పిల్లలకు సర్వమత సమ్మేళనం గురించి తెలిసే విధంగా అన్ని మతాలను గౌరవించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. స్కూల్లో చదివే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అల్లాను ప్రార్థించారు. అనంతరం ఉగాది పండుగ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలులకు పట్టు చీరలను బహుకరించారు అల్తాఫ్ బాబా. రంజాన్ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎలాగైతే కొత్త బట్టలు ఇస్తామో అలాగే ఉగాది కానుగుగా సోదరిమణులుగా భావించి వీరికి చీరలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం అల్తాఫ్ బాబా ను ప్రిన్సిపల్ నాగరత్న, టీచర్స్ ఆత్మీయంగా శాలువాతో సత్కరించి మెమొంటో బహుకరించారు.

ఈ కార్యక్రమంలో టీచర్స్ నాగ సుధా, ఫరీదా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అవగాహన సదస్సు.




**కుందుర్పి, మార్చి 18, జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పిలో అల్లీపీరా ఆశ్రమంలో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం మామిడి తోటల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంపెనీ సీఈఓ డి.యం. నరసింహమూర్తి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సే ట్రీస్ కంపెనీ రీజనల్ మేనేజర్ ,మనోహర్ హాజరయ్యారు. అలాగే టెక్నికల్ టీం సభ్యుడు, సాయిచరణ్ పాల్గొని ప్రస్తుత కాలంలో మామిడి మొక్కలను ఎలా పెంచుకోవాలి, వాటిని ఎలా సంరక్షించుకోవాలి అనే విషయాలపైన రైతులకు సవివరంగా తెలియ చేసి అవగాహన కల్పించారు.

మామిడి మొక్కలు నాటుకున్న రైతులకు ఉచితంగా కత్తెరలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక ప్రాంతాల నుండి పలువురు రైతులు ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాగభూషణం, రాజశేఖర్, అనుమప్ప, అశోక్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# అనపర్తిలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం




**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:18**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గంలోని అనపర్తి దేవి చౌక్ బస్టాండ్ వద్ద “దివ్యాంగ శక్తి పథకం” ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వారికి విందు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్య కుమారి, బిక్కవోలు మండల అధ్యక్షురాలు తేతలి సుమ సూర్య చంద్ర నారాయణ రెడ్డి, స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ కర్రి సత్య గౌరి శ్రీనివాస్, అనపర్తి మాజీ మండల అధ్యక్షురాలు కర్రి శేషారత్నం పాల్గొన్నారు.

అదేవిధంగా బిక్కవోలు టిడిపి నాయకులు చౌదరి, జి త్రిమూర్తులు, పాటి శ్రీను, జనసేన నాయకుడు ముక్కిన వెంకటరమణ, బీజేపీ నాయకుడు ఓ వి కృష్ణారావు, ఇల్లపల్లి టిడిపి నాయకుడు శ్రీధర్, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, బిక్కవోలు ఎంపీడీవో, తహసిల్దార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను తన కుమార్తె వివాహానికి ఆహ్వానించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, మార్చి:18**

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్‌లో ఏప్రిల్ 2న నిర్వహించనున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి, వెంకటరెడ్డి దంపతుల కుమారుడు జనార్దన్ రెడ్డి వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను కలసి శుభలేఖ అందజేశారు.

ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు పాల్గొన్నారు.

# మిజోరం విద్యార్థినుల సెయింట్ జోసెఫ్ కళాశాల సందర్శన




**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం, మార్చి 19**

మిజోరం విశ్వవిద్యాలయానికి చెందిన 28 మంది విద్యార్థినుల బృందం తమ విద్యా పర్యటనలో భాగంగా జ్ఞానపురంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (అటానమస్)ను సందర్శించింది. ఈ బృందంతో పాటు ప్రొఫెసర్ శేఖర్ కూడా ఉన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ వారికి సాదరంగా స్వాగతం పలికి, సంస్థ గురించి వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి, కమ్యూనిటీ కళాశాల, చర్చి, పాఠశాలలు, సౌర వ్యవస్థలు, సహాయ్ సెల్, బొటానికల్ గార్డెన్ మరియు లైబ్రరీ వంటి ముఖ్య సౌకర్యాలను చూపిస్తూ విద్యార్థులకు క్యాంపస్‌ను చూపించారు.

క్యాంపస్ మరియు దాని సౌకర్యాల పట్ల విద్యార్థులు సంతోషాన్ని, ప్రశంసలను వ్యక్తం చేశారు. ప్రావిన్షియల్ సుపీరియర్ సిస్టర్ మార్గరెట్ మేరీ, ఆఫీస్ సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ మరియు యాజమాన్య సభ్యులు సందర్శించిన విద్యార్థులను అభినందించారు.

# కుందుర్పిలో ట్రాఫిక్ సమస్య తిప్పలు తిరేదేన్నుడు..?

- డీఎస్పీ ,సిఐ , అధికారులు ఆదేశాలు బేఖాతార్.
- ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించిని పోలీసులు.
- ప్రధాన రోడ్డుకు ఇరుప్రక్కల వాహనాలు నిల్వతో.
- పెరిగిపోతున్న వాహనాల సంఖ్య,
- తగ్గిపోతున్న రహదారి వెడల్పుతో.
- వాహనాలు ముందుకు కదలంటే జాప్యం ఎదురుక్కోవాల్సిందే.
- తీవ్ర ఇకట్లులలో గ్రామల ప్రజలు...



**కుందుర్పి మార్చి , 18, జనసముద్రం న్యూస్ ...**

మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రభుత్వ వైద్యశాల నుండి వైయస్సార్ విగ్రహం వరకు ట్రాఫిక్ సమస్య జాఠిలమైన తిప్పలు తీరేదేన్నుడని ప్రజలు పై వున్నత అధికారులును సూటిగా ప్రశ్నించారు. దీంతో వివిధ గ్రామాల ప్రజలు పట్టణ ప్రజల ట్రాఫిక్ సమస్య జాఠిలం కాగా తీవ్ర ఇక్కట్లు ను అను నిత్యం ఎదుర్కొంటున్నారు. సోమవారం స్థానిక కెనరా బ్యాంక్ సమిపంలో జాఠిలమైన ట్రాఫిక్ సమస్య మనం సినీయర్ జర్నలిస్ట్ కెమెరా కంటికి చిక్కింది. వవివిధ పనుల నిమిత్తం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామానికి వివిధ గ్రామాల పల్లె వాసులు సందర్శిస్తున్నారు. వివిధ గ్రామాల ప్రజలు ఆసుపత్రి, కెనరా బ్యాంకు, వైఎస్ఆర్ విగ్రహం ,పరిసర ప్రాంతాల్లో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలను నిల్వ ఉంచుతారు. దింతో ట్రాఫిక్ సమస్య కుందుర్పిలో నానాటికి పద్మ వ్యూహంలా మారుతున్న పట్టించుకునే అధికారులు దృష్టి సారించి వారు లేకపోయారు అని .ప్రజల్లో బహిరంగంగా సర్వత్ర రోడ్డు పైన చర్చించు కొంటున్నారు.పై వున్నత అధికారులు కుందుర్పి స్టేషన్ సందర్శించి తనిఖీ చేసినప్పుడు కళ్యాణ దుర్గం ,డిఎస్పి ,కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, లు కెనరా బ్యాంక్ వద్ద ట్రాఫిక్ సమస్య నిలువరించడానికి ఒక పోలీసును పెట్టి ట్రాఫిక్ సమస్య నియంత్రించాలని ప్రతిసారి ఎస్ఐలను ఆదేశిస్తారు. కానీ వీరి ఆదేశాలను ఆచరణలో ఎస్ఐలు అమలుపరచడంలో తుంగలో తొక్కడం గమనార్హం. డీఎస్పీ సిఐ అధికారులు ట్రాఫిక్ పైన చర్యలు తీసుకుంటామని చెబుతారని ఆచరణలో తీసుకోవడంలో కారణంఏమెనని తెలియదని మండల ప్రజలు చర్చించు కొంటున్నారు. పై అధికారులు ఆదేశాల అమలుపరచకపోతే ఎలా అని ప్రజలు సూటిగా అధికారులను ప్రశ్నించారు. ఈ రోడ్ల పైన మూడు చోట్ల ఇష్టారాజ్యంగా వాహనాలు నిలపగా, లారీల్లో ,బస్సులు ఆటోలు ముందుకు కదలాలంటే గంటల తరబడి కాలయాపనతో వేచి ఉండాల్సిందేనని ప్రజలు, ఆర్టీసీ డ్రైవర్లు ,అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు పని నిమిత్తం మండల కేంద్రానికి రావడం ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీల్స్ వాహనాలు అధికం కావడంతో ట్రాఫిక్ సమస్య ఏళు ళ్గా పట్టిపీడిస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రమైన కుందుర్పిలో పద్మవ్యూహంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. జటిలమైన ట్రాఫిక్ సమస్యల నివారించండిని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. ఇంతక మునుపు ఎస్సై అధికారికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రంనం సమర్పించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఆచరణలో చర్యలు శూన్యంని వివరించారు. కుందుర్పి గ్రామంలో కెనరా బ్యాంక్ సమీపంలో ట్రాఫిక్ సమస్య పద్మ వ్యూహంగా మారింది అని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. దీన్ని నియంత్రించాలని గతంలో ఎస్సై కృష్ణమూర్తికి ఎమ్మార్పీఎస్ ,నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్డుకిరువైపులా ద్విచక్ర వాహనాలు ఆటోలను నిల్వ ఉంచడంతో ట్రాఫిక్ సమస్యకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు తీసుకోవడానికి ఒక కానిస్టేబుల్ ఇక్కడ నియమించాలని వారు కోరారు. తమకు సిబ్బంది కొరత ఉందని ట్రాఫిక్ సమస్యలను నియంత్రించ లేకపోతున్నామని పోలీసులు తెలిపారు, ఇకనైనా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

స్థానిక స్టేషను సందర్శించిన కళ్యాణ దుర్గం సిఐ,సి, నీలకంఠశ్వర అధికారి దృష్టికి కుందుర్పిలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను నిశితంగా పాత్రికేయులు వివరించారు. ఉదయం 9.30.నుంచి 11గంటలు, తిరిగి సాయంత్రం 3-30నుంచి 4-30వరకు పర్యావేక్షణ చేయడానికి ట్రాఫిక్ నియంత్రణకు ఒక కానిస్టేబుల్ నియమించాలని విజ్ఞప్తి చేశారు. జాఠిలమైన ట్రాఫిక్ నియంత్రణకు చర్రలు తీసుకుంటామని విలేకరులకు సీఐ నీలకంఠశ్వర తెలిపారు.

# నాలుగో సింహం నిఘా.. నేరస్తుల గుండెల్లో సెగ!



**మైలవరం, మార్చి 18:**
**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

మొన్నటి వరకూ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన దారులకు చుక్కలు చూపించారు.నేడు మైలవరం గల్లీల్లో అల్లరి మూకల చిరునామాలు గాలిస్తున్నారు! ఒక ప్రక్క నేరస్తులకు స్వీట్ వార్నింగ్ ఇస్తూ ఖాకీ కమాండింగ్ ని చూపుతున్నారు. మరోవైపు వాహనదారులకు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ కి అర్థంగా నిలిచారు మైలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరి. బాధ్యతలు చేపట్టిన క్షణం నుండే తన ‘నిఘా‘ నేత్రాన్ని తెరిచి, అటు నేరస్తులకు భయం, ఇటు సామాన్యులకు భరోసా కల్పిస్తూ మైలవరం సర్కిల్‌లో తనదైన శైలిని చూపిస్తున్నారు.

పోకిరీల గుండెల్లో రైళ్లు. మైలవరం పోలీస్ సర్కిల్ పరిధిలో విద్యాసంస్థల పరిసరాల్లో అల్లరి చిల్లరగా తిరుగుతున్న యువకులపై సీఐ ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నిఘాలో భాగంగానే నేడు మైలవరం గర్ల్స్ హైస్కూల్ సమీపాన ఎన్.ఎస్పీ పాడుబడిన భవనాల వద్ద చేరిన యువకులను గమనించి వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

శిక్ష కంటే సంస్కరణే మిన్న.పట్టుబడిన వారిలో విద్యార్థులు, మైనర్లు ఉండటంతో సీఐ కిషోర్ బాబు మానవీయ కోణంలో స్పందించారు. వారి వివరాలను బహిర్గతం చేయకుండా, విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదనే ఉద్దేశంతో తన కార్యాచరణ ప్రారంభించారు. తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, మొదటి తప్పుగా పరిగణించి ఇంటికి పంపారు. సంస్కరణకు అవకాశం ఇస్తూనే, చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వారికి కళ్లకు కట్టినట్లు వివరించారు.

**క్రిమినల్స్‌కు స్వీట్ వార్నింగ్.**

ఇకపై స్కూళ్లు, కాలేజీల వద్ద ఆడపిల్లలను వేధించినా, వెంబడించినా పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని సీఐ కిషోర్ బాబు పదునైన హెచ్చరిక జారీ చేశారు.“ఇకపై సరదా అంటే స్టేషన్ లోనే ఉంటుంది!““ఆడపిల్లలను ఇబ్బందికి గురి చేస్తే పోలీస్ వ్యవస్థ చూస్తూ ఊరుకోదు!“నర్మగర్భంగా ఆయన ఇచ్చిన ఈ హెచ్చరికతో మైలవరంలో పోకిరీల కు ఒక క్లియర్ కమాండ్ గా మారింది.

ఒకవైపు లా అండ్ ఆర్డర్.. మరోవైపు ప్రాణ రక్షణ!లి కేవలం నేరగాళ్లను పట్టుకోవడమే కాదు, ప్రజల ప్రాణాల రక్షణే పరమావధిగా సీఐ కిషోర్ బాబు దూసుకుపోతున్నారు. గతంలో ట్రాఫిక్ విభాగంలో ‘గుడ్ డ్యూటీ మేన్‘గా పేరు తెచ్చుకున్న ఆయన, అదే స్ఫూర్తితో నేడు మైలవరం రహదారుల పై ప్రత్యక్షమయ్యారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి,భద్రత గురించి అవగాహన కల్పించారు. అక్కడికక్కడే ఐ ఎస్ ఐ ప్రమాణం గల హెల్మెట్లు కొనిపించి, వాటిని ధరింపజేయడం విశేషం.

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం..**

తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని మధ్యాహ్నం తన కార్యాలయంలో సూచించిన ఆయన, వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని కోరుతూ సాయంత్రం వరకూ తనదైన శైలిలో సిబ్బంది తో పోలీసింగ్ నిర్వహించారు. అటు నేరగాళ్లకు సింహస్వప్నంలా, ఇటు ప్రజల ప్రాణాలను కాపాడే ఆపద్బాంధవుడిలా సీఐ కిషోర్ బాబు చూపిస్తున్న ఈ చొరవపై మైలవరం సర్కిల్ ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతోంది.

# దివ్యాంగులకు ఉగాది కానుక ‘దివ్యాంగ శక్తి‘ పథకం.

- సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత.
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- స్వయంగా బస్సును నడిపిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**ఇబ్రహీంపట్నం, మార్చి 18 :**
**జన సముద్రం న్యూస్ ప్రతినిధి:(జి అశోక్)**

కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా ‘దివ్యాంగ శక్తి‘ పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డిపోలో ‘దివ్యాంగ శక్తి‘ పథకాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు.

ఇబ్రహీంపట్నం నుంచి గొల్లపూడి వరకు దివ్యాంగులతో కలసి బస్సు ప్రయాణం చేశారు. గొల్లపూడిలో దివ్యంగులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు దివ్యంగులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ముందుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వయంగా బస్సును నడిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో దాదాపు లక్ష మందికి లబ్ధి కలుగుతుండగా, సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లు, 100 శాతం మూగ, చెవిటివారు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్‌ఆర్టీసీ సిటీ, ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.

పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్న వారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది.

40 శాతం వైకల్యం దాటిన వారికి వర్తింపు.అయితే ‘దివ్యాంగ శక్తి‘ పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం వర్తించే అన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుంది. వారితోపాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

ఇకపై 21 వర్గాలకు పథకం వర్తింపు

ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది, ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని కల్పించనుంది. శారీరక- మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది.

దివ్యాంగులకు క్యూఆర్ కోడ్తో ఉచిత డిజిటల్ పాస్లు జారీ .స్త్రీ శక్తి పథకం వర్తించే బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. అవసరమైన డిజిటల్ పాస్లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు.



అదేవిధంగారాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లలోని 134కౌంటర్లలోదివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్సను సదరం యాప్ తో అనుసంధానించి నందున ఫిజికల్ సర్టిఫికెట్స్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్తో ఉచిత డిజిటల్ పాస్లు జారీ చేస్తారు. పథకం అమలుకు ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లు సబ్సిడీగా అందిస్తుందన్నారు.

దివ్యంగులకు అండగా సీఎం చంద్రబాబు

మేథాశక్తిలో, సృజనాత్మకతో దివ్యంగులు అత్యంత ప్రతిభ కలిగి వుంటారని అన్నారు. దివ్యంగులకు సీఎంచంద్రబాబుఎప్పుడూఅండగానిలుస్తున్నారన్నారు . దివ్యంగుల పింఛన్ రూ.6వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి ‘దివ్యంగశక్తి‘ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దివ్యంగుల తరపున సీఎం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# నేడు.. శ్రీవారికి ఉగాది ఉత్సవం. విద్యుద్దీప కాంతుల్లో శ్రీవారి ఆలయం.





**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మార్చి 18 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని, ఉగాది మండపాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయపరిసరాలువిద్యుత్‌దీప కాంతులీనుతున్నాయి . అలాగే ఉగాది మండపం వద్ద ఏర్పాటు చేసిన స్వామి, అమ్మవారి విద్యుత్ కటౌట్, విద్యుత్ తోరణాలు మిరుమిట్లు గొలుపుతున్నాయి. ఉగాది పండగే తొలి ఉత్సవం. ప్రతి సంవత్సరం శ్రీవారి వైభవాన్ని చాటేలా ఈ ఉత్సవాలను ఆలయ అధికారులు వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు ఉదయ దేవేరులతో స్వామి వారు ఆలయం నుంచి వెండి శేష వాహనంపై బయలుదేరి ఉగాది మండపం వద్దకు వస్తారు. అనంతరం మండపంలో శ్రీవారు ,అమ్మవార్లులను ఉంచి ఆలయ అర్చకులు ,పండితులు పంచాంగం శ్రావణం జరిపి, రాశి ఫలాలు చదివి వినిపిస్తారు. అనంతరం పండిత సత్కారం ,స్వామివారికి భూరి విరాళాలు ఇచ్చిన దాతలకు దేవస్థానం వారు సన్మానం చేస్తారని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజి తెలిపారు. యావన్మంది భక్తులు, గ్రామస్తులు వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# ద్వారకాతిరుమలలో 20,21,22, గో సమ్మేళనం.

**- గో సమ్మేళనాన్ని రైతులందరూ విజయవంతం చేయండి:ఏఎంసీ చైర్మన్.**
**- గో సమ్మేళనం ఆవుల అందాల, పాల పోటీల వాల్ పోస్టర్ విడుదల చేసిన కూటమినేతలు.**



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మార్చి 18 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సహకారంతో ద్వారక తిరుమల మండలం ద్వారక తిరుమల మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఈ నెల 20,21,22 తారీకుల్లో రాష్ట్రస్థాయి ఆవుల అందాల, పాల పోటీలు నిర్వహిస్తున్నట్లు గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు తెలిపారు .
ఈ సందర్భంగా నిర్వహిస్తున్న గో సమ్మేళనం, ఆవుల అందాల, పాల పోటీల వాల్ పోస్టర్ బుధవారం కూటమి నేతలు విడుదల చేశారు .
అనంతరం ఆయన మాట్లాడుతూ...
20వ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు , శ్రీ శ్రీ త్రిదండిచిన్న జీయర్ స్వామీజీ ప్రారంభిస్తారని ఈ మూడు రోజులు ప్రకృతి వ్యవసాయంపైరైతుకుసెమినార్స్‌నిర్వహిస్తామన్నారు. కావున ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.
**అనంతరం ఏర్పాట్లును పరిశీలించారు.**
ఈ కార్యక్రమంలో ఒంగోలు గోజాతి అభివృద్ధి కమిటీ చైర్మెన్ ఉప్పలపాటి చక్రపాణి , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షులు తాతీన సత్యనారాయణ , నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక పశు వైద్యాధికారి, నల్లజర్ల సొసైటీ చైర్మన్ రావూరి రమణ , సొసైటీ చైర్మన్లు అక్కిశెట్టి సుధాకర్ , అద్దంకి శేఖర్ , గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మండల




ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , మండల పార్టీ నాయకులు, నాదెళ్ల వెంకటేశ్వరరావు యువ నాయకుడు మెగతడకల ఓం ప్రకాష్ ,చిలుకూరి సుబ్రమణ్యం , తుంపాటి సత్యనారాయణ , లక్క బత్తుల రాజేష్ , గువ్వల మావుళ్ళ రావు ,నిమ్మకాయ వర్తకసంఘంనాయకులు,వివిధగ్రామాలనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉగాది కానుక 'దివ్యాంగ శక్తి' పథకం.

**- సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత.**
**-రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి,**
**- రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి**
**- స్వయంగా బస్సును ప్రారంభించిన, ముక్కా వరలక్ష్మి రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి**







**రైల్వే కోడూరు, మార్చి 18 : జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకం అమలుకు శ్రీకారం చుట్టిందనిముక్కా వరలక్ష్మి రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు.
రైల్వే కోడూరు లోని ఏపీఎస్ ఆర్టీసీ రాజంపేట డిపో బస్సును రైల్వే కోడూరు పట్టణ ఎం.పీ.డీ. ఓ , కార్యాలయం నుండి ప్రారంభించారు 'దివ్యాంగ శక్తి' పథకాన్ని రాష్ట్ర టి.డి.పి ,మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి, రాష్ట్ర టి డి పి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. రైల్వే కోడూరు నుంచి అనంతరాజుపేట ఆర్టికల్చర్ యూనివర్సిటీ మీదుగా మంగంపేట కోర్లకుంట గొల్లపల్లి అమృత వారి పల్లె ముక్కా వారి పల్లె,వరకు దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేశారు. ముక్కా వారి పల్లె టిటిడి కళ్యాణ మండపంలో దివ్యంగులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి గారి శ్రీమతి రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి, వారి తనయుడు రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి దివ్యంగులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ముందుగా రాష్ట్ర టిడిపి మహిళ నాయకులు ముక్కా వరలక్ష్మీ రెడ్డి, రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రభుత్వ అధికారుల మధ్యన బస్సును ప్రారంభించారు
ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా టిడిపి నాయకులు ముక్కా వరలక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో దాదాపు లక్ష మందికి లబ్ది కలుగుతుండగా, సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.
ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్ళు, 100 శాతం మూగ, చెవిటివారు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ఆర్టీసీ సిటీ, ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.
పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్న వారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది.
40 శాతం వైకల్యం దాటిన వారికి వర్తింపు.అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం వర్తించే అన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుంది. వారితోపాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.
ఇకపై 21 వర్గాలకు పథకం వర్తింపు
ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది, ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని కల్పించనుంది. శారీరక– మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది.
దివ్యాంగులకు క్యూఆర్ కోడ్తో ఉచిత డిజిటల్ పాస్లు జారీ .స్త్రీ శక్తి పథకం వర్తించే బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. అవసరమైన డిజిటల్ పాస్లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లలోని 134 కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్ ను సదరం యాప్ తో అనుసంధానించినందున ఫిజికల్ సర్టిఫికెట్స్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్తో ఉచిత డిజిటల్ పాస్లు జారీ చేస్తారు. పథకం అమలుకు ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లు సబ్సిడీగా అందిస్తుందన్నారు.
దివ్యంగులకు అండగా సీఎం చంద్రబాబు
మేథాశక్తిలో, సృజనాత్మకతో దివ్యంగులు అత్యంత ప్రతిభ కలిగి వుంటారని అన్నారు. దివ్యంగులకు సీఎంచంద్రబాబుఎప్పుడూఅండగానిలుస్తున్నారన్నారు. దివ్యంగుల పింఛన్ రూ.6వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి 'దివ్యంగశక్తి' పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దివ్యంగుల తరపున సీఎం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ , కూటమి నేతలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అబద్ధాల బదిలీ పోస్టులను ఆపండి



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,మార్చి19,**
. జివిఎంసి గాజువాక, అగనంపూడి జోన్ల కిరణ్ కుమార్ ఏ ఎం ఓ హెచ్కి వినతిపత్రం సమర్పించారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి జోన్ల శ్రామిక మహిళా అధ్యక్షు కార్యదర్శులు బత్తిన మీనాక్షి కసింకోట సత్యవతి వినతి పత్రం సమర్పించి మాట్లాడుతూ జివిఎంసి ఉద్యోగంలో పేరు ఉన్నవారే పనిచేయాలి అని డిమాండ్ చేశారు. 2023సం ఆప్కాస్ ద్వారా న్యూ రిక్రూట్మెంట్ డెత్, సిక్కు పోస్టులు యూత్ కార్మికులను దాచిపెట్టి రిటైర్మెంట్ అయిన కార్మికులను బదిలీగా పని చేయిస్తున్నారు వెంటనే వాళ్ళను నిలుపుదల చేయాలని కోరారు. ఈమధ్య బదిలీ పేరుతో యూత్ పని చెయ్యడం మానేసి రిటైర్మెంట్ తీసుకున్న వాళ్ల & బంధువులు కాని వాళ్ళు పనిచేయుటకు పర్మిషన్ ఇస్తున్నారు. రేపు రాబోయే రోజులలో పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లేదా మరణించిన వారికి ప్రభుత్వం చర్య తీసుకోదు. అయితే బాధ్యులెవరు అని ప్రశ్నించారు?
నిజంగా మంచానికి పరిమితమైన పరిస్థితిలో ఉన్న కార్మికుల బిడ్డలకు ప్రత్యేక ప్రయోజనం కలిగించాలని వాళ్ల పేర్లు మార్పుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాం అని అన్నారు. గొలగాని అప్పారావు గాజువాక జోన్ బాధ్యులు కార్యదర్శి పాల్గొన్నారు.

# పాడి రైతులకు అండగా ఉచిత పశువైద్య శిబిరం







**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:18**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం అనపర్తి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచనల మేరకు పెదపూడి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ద్వారా పరిసర ప్రాంతాల పాడి రైతులకు పశువుల ఆరోగ్యపరీక్షలు,అవసరమైనచికిత్సలు అందించబడాయి. శిబిరాన్ని ఎఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి ప్రారంభించి, పశుసంవర్ధక రంగంలో రైతులకు ఇలాంటి సేవలు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పశువుల సంరక్షణలో అవగాహన పెంపొందితే ఉత్పాదకత కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వైద్య నిపుణులు పశువులకు టీకాలు అందించి, వ్యాధి నిరోధక చర్యలు, సరైన ఆహార విధానంపై రైతులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎంసీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.

# విజయవంతంగా వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర.



**దర్శి మార్చి 18 జన సముద్రం :**
రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి రెండో తారీఖు అనంతపురం జిల్లా బండ్లపల్లి నుంచి ప్రారంభమైన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ రాష్ట్ర పరిరక్షణ యాత్ర బుధవారం విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలో పూర్తి చేయడం జరిగినది. ఈ పరిరక్షణ యాత్రలో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఉపాధి హామీ కూలీలు రైతులు కార్మికులు విద్యార్థులు యువకులు మహిళలు తమ తమ సమస్యలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా షర్మిల రెడ్డి కూడా వెంటనే అక్కడ స్పందించి జిల్లా కలెక్టర్ తోలు మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యేల మరి ఎంపీలతో సమస్యలను పరిష్కారం చూసే విధంగా ముందుకు సాగుతూ వెళ్లారు. పరిరక్షణ యాత్ర ముగిసిన అనంతరం వైయస్సార్ ఎమ్మెల్యే రెడ్డితో డేటి అయిన రాష్ట్ర అసంఘటత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి కలవడం జరిగినది. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగస్వామ్యం అయినందుకు గాను కార్యక్రమాలు ముందుకు సాగడం లో కీలక పాత్ర పోషించినందుకు కైపు వెంకటకృష్ణారెడ్డిని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీపై నిబద్ధత ఇదే క్రమశిక్షణతో ఇంకా ముందుకు వెళ్లాలని దర్శి నియోజకవర్గంలో శాసనసభ్యుడిగా గెలిచే విధంగా కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని వెంకటకృష్ణారెడ్డిని కోరారు.



# పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి బెయిల్ మంజూరు చేసిన గురజాల కోర్టు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 18;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి గురజాల కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. దీంతో గురువారం ఉదయం 11 గంటలకు నెల్లూరు జైలు నుంచి ఆయన విడుదల కానున్నారు. 98 రోజుల నుంచి నెల్లూరు సెంట్రల్ జైల్లో జంట హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ శిక్ష అనుభవిస్తున్నారు.
ఈ నేపథ్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి షరతులతో కూడిన బెయిల్ ను గురజాల కోర్ట్ బుధవారం మంజూరు చేయటం జరిగింది.

# 8 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కారంపూడి ఆర్యవైశ్యులు



**జనసముద్రంన్యూస్, కారంపూడి,మార్చి 18;**
రాజధాని అమరావతి ప్రాంతంలో ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు దీక్ష చేసి అసువులు బాసిన అమర జీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి కారంపూడి ఆర్యవైశ్య సంఘాలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్వీఆర్ కృష్ణ, కమిటీ సభ్యులు, వాసవి జాగృతి క్లబ్ సభ్యులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు,ఆర్య సంఘం అధ్యక్షులు మద్దు. హనుమంతరావు కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు తదితర ఆర్య సంఘాల నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# పదో తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులు అందజేసిన సర్పంచ్ కిషన్



**జనసముద్రంన్యూస్,పీఏపల్లి మండలం,**
**నల్గొండ జిల్లా, మార్చి 18;**
పదో తరగతి పరీక్షలు సందర్భంగా రమేష్ నాని ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు సర్పంచ్ కిషన్ ఫ్యాడ్లు, పెన్నులు పంచి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మేఘావత్ రామకృష్ణ, రాజు, 9వ వార్డు మెంబెర్ రమేష్ పాల్గొన్నారు.

# ముందస్తు ఉగాది సంబరాలు శ్రీ సరస్వతి శిశు మందిర్





**భైంసా,జనసముద్రంన్యూస్, ప్రతినిధి మార్చి 18**

శ్రీసరస్వతి శిశుమందిర్గుజిరిగల్లి విద్యానిలయంలో విద్యార్థిని, విద్యార్థులు ముందస్తుగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో సాంప్రదాయ వాతావరణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులు సంప్రదాయ ఉగాది ప్రాముఖ్యతను తెలియజేసే అలాగే ఉగాది పచ్చడి ప్రత్యేకతను గురువులు విద్యార్థులకు వివరించారు.

కొత్త సంవత్సరాన్ని సంతోషంగా, ప్రారంభించాలనే సందేశాన్ని అందించారు.

**ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గాంగదర్ మాట్లాడుతూ,**

ఉగాది తెలుగు ప్రజల ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు మన సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలనుఆనందంగాజరుపుకోవాలనిసూచించారు . పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేసే మంచి అవకాశమని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు భారతీయ సంప్రదాయాలు,పండుగలవిలువలనుతెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఉగాది కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు ప్రతీక అని

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నారు.







## వడ్డెర కులస్తులు అందరూ ఐకమత్యంతో కలిసి ఉండాలి : మల్లెల ఈశ్వరరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 18:**

మాచర్ల పట్టణం లో కొమెర దుర్గారావు టీడీపీ ఆఫీస్ వద్ద బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు స్కార్పియో కారును రాళ్లతో పగలగొట్టడం ఘటన పై స్పందిస్తూ మాట్లాడటం జరిగింది. ఘటనకు కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని, మరొక సారి ఈ విధంగా ఘటనలు తలెత్తకుండా శాంతి భద్రత కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలోని వడ్డెర సోదరులు అందరూ ఐకమత్యం తో కలిసి ఉండాలని తెలిపారు. మాచర్ల చెన్న కేశవ స్వామి ఆలయ ఛైర్మన్ కొమెర అనంతరాములు, మంజుల వెంకటేశ్వర్లు, మంజుల అంజి, బత్తుల కుమార్ ఈ విషయం పై స్పందిస్తూ మాట్లాడటం జరిగింది.

## ఎండల ముందే నీటి ఎడారిగా రాయినిగూడెం
## రెండు బిందెలతోనే జీవనం,మిషన్ భగీరథపై గ్రామస్తుల ఆవేదన



**చింతపల్లి, మార్చి 18 :జనసముద్రంన్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. మిషన్ భగీరథ ద్వారా సరిపడా నీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు రోజువారీ అవసరాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారు.గత కొన్ని రోజులుగా నీటి సరఫరా అంతరాయం ఏర్పడినప్పటికీ, సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కానందుకు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఎందుకు ఈ వివక్ష? ఎవరిది ఈ నిర్లక్ష్యం?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రస్తుతం గ్రామంలో రోజుకు కేవలం రెండు బిందెల నీరు మాత్రమే అందుతుండడంతో దాహం తీర్చుకోవడమే కాకుండా గృహ అవసరాలు నిర్వహించడం కూడా కష్టంగా మారింది. వేసవి కాలం దగ్గరపడుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత విషమించే అవకాశముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మూడురోజుల క్రితం గ్రిడ్ ఏఈఈని సంప్రదించగా, మోటార్లకు చిన్నపాటి మరమ్మతులు జరుగుతున్నాయని, త్వరలోనే నీటి సరఫరా సాధారణ స్థితికి వస్తుందని హామీ ఇచ్చినప్పటికీ అది అమలు కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యను గుర్తించి, శాశ్వత పరిష్కారం చూపాలని, రాయినిగూడెం గ్రామానికి సరిపడా త్రాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## చింతపల్లి మండలం కార్యదర్శుల ఫోరం ఎన్నికలు ఘనంగా నిర్వహణ



**చింతపల్లి, మార్చి 18 ;జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నికలు నిర్వహించారు.

ఈ ఎన్నికలను ఎంపీడీవో సి. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆమె గౌరవ సలహాదారుగా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎస్. మురళీమోహన్‌ను అధ్యక్షుడిగా, ఆర్. హరికృష్ణను ప్రధాన కార్యదర్శిగా, ఏ. మాలతిని ఉపాధ్యక్షురాలిగా, వై. కృష్ణయ్యను ఉపాధ్యక్షుడిగా, ఆర్. నాగేందర్‌ను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియ అనంతరం ఎంపీడీవో సి. సుజాత నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యదర్శుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు


## లైట్లు వెలిగి.. నిఘా పెరిగి.. వరిగుంతములో స్పష్టమైన మార్పు.




**కొల్చారం, మార్చి18( జనసముద్రం న్యూస్):-**

ఎల్ఈడీ లైట్లు, సీసీ కెమెరాలతో భద్రతకు కొత్త దిశగా మారుతుంది. కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో ఎల్ ఈడి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ వీరేశం మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. గ్రామ బాడీ మీటింగ్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యోహన్, బిఆర్ఎస్ నాయకులు సాజిద్ ఖాన్, శ్రీధర్ గౌడ్, దండు ప్రశాంత్, నిరుడి లక్ష్మణ్, తుడుం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు నీరు విడుదల కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే..

**కొల్చారం, మార్చి18 ( జనసముద్రం న్యూస్):-**

సింగూర్ నుండి ఘనాపూర్ ఆనకట్టకు నీరు విడుదల కోసం బుధవారం అసెంబ్లీలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం,పాపన్నపేట, చిలిపిచేడ్, మెదక్ మండలంలోని కొన్ని గ్రామాలకు అవసరమని ఆమె తెలిపారు.

ఘనపూర్ ఆనకట్టు పరిధిలో ఉన్న పంటలు ప్రస్తుతం చివరి దశలో ఉండగా, నీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. సింగూరు ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆనకట్టకు సుమారు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేస్తే, దాదాపు లక్ష ఎకరాల్లో ఉన్న పంటలను కాపాడవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని అసెంబ్లీలో కోరుతూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పంటలను రక్షించేందుకు అవసరమైన నీటిని వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సింగూర్ నుండి ఘనపూర్ ఆనకట్టకు నీరు విడుదల చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి.



**కొల్చారం, మార్చి18 ( జనసముద్రం న్యూస్):-**

కొల్చారం మండలం చిన్న గణపురం గ్రామంలో ఉన్న మసీద్ ముస్లిం సోదరులతో కలిసి బుధవారం ఇస్తారు ఇందులో పాల్గొన్న కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, డిసిసి మాజీ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాజీపేట బాగారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు, ముస్లింల పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజ రెడ్డి మాట్లాడుతూ ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం గొప్ప సేవా కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఇమ్రాన్ బాబా, బాబు మియా, యాదుళ్ళ, మాజీ ఎంపిటిసి రత్నయ్య, మంగలి శంకర్ , ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram